# LIBRARY (2021 - 2022)

నమస్తే తెలంగాణ మంగళవారం 16 నవంబర్ 2021 నాంపల్లి/చార్మినార్/కార్వాన్

## విద్యార్థులు పుస్తక అధ్యయనం పెంచుకోవాలి



పుస్తక ప్రదర్శనను ప్రారంభించి పరిశీలిస్తున్న కళాశాల అధ్యాపక బృందం

చార్మినార్, నవంబర్ 15 : విద్యార్థులు గ్రంథ పఠనం ద్వార లోతైన అధ్యయనం చేయాలని సిటీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ విష్ణుదత్ శుక్లా తెలిపారు. సోమవారం కళాశాలలో 54వ గ్రంథాలయ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాల ద్వారా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. రోజు వారీ దినపత్రికలు, జర్నల్స్ పుస్తకాలను సైతం చదవాలన్నారు. నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే అన్ని విషయాలపై అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు. గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కోయి కోటేశ్వర్‌రావు, అధ్యాపకులు డాక్టర్ యాదయ్య, డాక్టర్ రత్నప్రభ, నీరజ, శారద, ఆనంద్, భాస్కర్, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను ఆధునికీకరించాలి

- ఓయూ ఆర్ట్స్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సుదర్శన్‌రావు
- 'మన తెలంగాణ గ్రంథాలయాలు' పుస్తక పరిచయ సభ

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు13(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ గ్రంథాలయాలను ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాల్సిన అవసరముందని ఓయూ ఆర్ట్స్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సుదర్శన్‌రావు అభిప్రాయపడ్డారు. రవికుమార్ చేగోని రచించిన 'మన తెలంగాణ గ్రంథాలయాలు' పుస్తక పరిచయ సభ సోమవారం ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖ, గ్రంథాలయ విభాగం సంయుక్తంగా ఆన్‌లైన్ వేదికగా నిర్వహించాయి. కార్యక్రమంలో పాల్గొన్న సుదర్శనరావు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమంలో గ్రంథాలయాలు విశిష్టపాత్ర పోషించాయని వివరించారు. తెలంగాణ చరిత్రలో ప్రత్యేక పాత్ర పోషించిన గ్రంథాలయాల సమాచారాన్ని పుస్తకంగా తీసుకొచ్చిన రవికుమార్ కృషి అభినందనీయమని తెలంగాణ గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అయాచితం శ్రీధర్ అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలోని గ్రంథాలయాలన్నింటినీ డిజిటలైజ్ చేయడంతోపాటు మల్టీమీడియాతో అనుసంధానం చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు.

# పుస్తక సంపదను సద్వినియోగం చేసుకోవాలి

**దిశ, చార్మినార్ :** విద్యార్థులు గ్రంథాలయంలో ఉన్న పుస్తక సంపద, వనరులను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విప్లవ దత్ శుక్లా అన్నారు. పుస్తకాల ద్వారా జ్ఞానం సంపాదించి జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించి తల్లిదండ్రులు, కళాశాలకు పేరు తీసుకురావాలని సూచించారు. గ్రంథాలయ శాస్త్ర విభాగం, ప్రభుత్వ సిటీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం జరిగిన గ్రంథాలయ ముగింపు వారోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అరుదైన పుస్తకాల ప్రదదర్శన, గ్రంథ అన్వేషణ(బుక్ హంట్), వ్యాసరచన పోటీలు(పుస్తకపఠనం పై సామాజిక మాధ్యమాల ప్రభావం), వకృత్వ పోటీలు జేఏఎం (జస్ట్ ఫర్ ఏ మినిట్) తదితర కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథ పాలకులు డాక్టర్ రవి కుమార్ చేగొని, కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ అవధానం సుజాత, శాంతికోయి కోటేశ్వరరావు, భాస్కర్ శ్రీనివాస్, అనసూయ, ఆనంద్, మల్లికార్జున్, వరప్రసాద్, గ్రంథాలయ సిబ్బంది ఫాతిమా, బాలేశ్ తదితరులు పాల్గొన్నారు.

Sun, 21 November 2021
https://epaper.dishadaily.com/c/64469079

# రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంతో త్వరలో ఒప్పందం

**చార్మినార్:** సిటీ కళాశాల గ్రంథాలయాన్ని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంతో ఒప్పందం కుదుర్చుకోవడానికి (ఎంఓయూ) సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ అయాచితం శ్రీధర్ అన్నారు. గురువారం ఆయన సిటీ కళాశాల గ్రంథాలయాన్ని సందర్శించి గ్రంథాలయంలోని 1900 కాలం నుంచి ఇప్పటి వరకు పొందుపరిచిన ఇంగ్లీష్, ఉర్దూ, తెలుగు పుస్తకాలను పరిశీలించారు. గ్రంథాలయం ద్వారా విద్యార్థులకు అందుతున్న సేవలను సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిటీ కళాశాల గ్రంథాలయాన్ని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంతో ఒప్పందం కుదిరితే వందలాది మంది విద్యార్థులు, పరిశోధకులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిటీ కళాశాల



**గ్రంథాలయ పరిషత్ చైర్మన్ అయాచితం శ్రీధర్‌కు స్వాగతం పలుకుతున్న ప్రిన్సిపాల్ విజయలక్ష్మి**

గ్రంథ పాలకులు డాక్టర్ రవి కుమార్, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ రత్న ప్రభాకర్, నీరజా, భాస్కర్, కోటేశ్వర్ రావు, శంకర్, శుక్లా, యాదయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

Fri, 12 February 2021
https://epaper.sakshi.com/c/58384225